# విలేకరులు కావలెను

నిత్యం ప్రచురించబడే నేటిదిన పత్రిక "సూర్య " పత్రికలో ఖమ్మం జిల్లా లో వివిధ మండలాల నుండి రూరల్ రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆశక్తి కలిగిన రిపోర్టర్లు కావలెను..

వివరాలకు సంప్రదించండి.

9182039525, 9010784755, 9989970277



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం 25, జులై 2024







- రెండు గంటల పాటు గదులన్నీ క్షుణ్ణంగా తనిఖీ
- ఆస్పత్రి అధికారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్

## ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) : ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ జీతిష్ వి పాటిల్ బుధవారం తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రికి గదులన్నీ తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ హర్షవర్ధన్, ఆర్ఎంఓ రామ్ నివాస్ లు ఆస్పత్రి కి కావలసిన ఇతర సౌకర్యాలను గురించి వివరించారు.

4వ పేజీలో...




## విద్యార్థులకు ఎన్డీఆర్ఎఫ్ బృందం అవగాహన సదస్సు

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- వరదల సమయంలో తీసుకోవలసిన చర్యలపై కళాశాల విద్యార్థులకు ఎన్డీఆర్ఎఫ్ బృందం అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ కళాశాలల విద్యార్థులకు వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, టెన్త్ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ విజయవాడ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర కుమార్ తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

4లో...

## కాన్ఫరెన్స్ హాలు, ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) -భద్రాద్రి కొత్తగూడెంలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో హేమచంద్రాపురంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాలు, ఓపెన్ జిమ్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ప్రారంభించారు.

4లో...

## విష జ్వరాలతో మంచం పట్టిన జూపెడ



- ముప్పై మందికి పైగా ప్రజలకు జ్వరాలు
- పట్టించుకోని కార్యదర్శి,పడకేసిన పారిశుద్ధ్యం
- కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్
- మెగా వైద్య శిబిరం కై జిల్లా కలెక్టర్ కు వేడుకోలు

2వ పేజీలో...

## వీఎం బంజరలో అర్ధరాత్రి చోరీ



- సీసీ కెమెరాలో రికార్డ్ అయిన చోరీ దృశ్యాలు
- విచారణ చేపట్టిన ఎస్సై కే. వెంకటేష్.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : గుర్తు తెలియని దుండగుడు వి య్యం బంజర్ లోని రెండు దుకాణాలలో చోరీకి పాల్పడ్డాడు. పెనుబల్లి మండలం వియ్యం బంజర గ్రామంలోని కొత్తగూడెం రోడ్డులోని నాగు బండి ప్రభాకర్ రావు కి చెందిన ఆటోమొబైల్స్ దుకాణం, ఆచంటి పుల్లారావుకు చెందిన కిరాణా దుకాణంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగుడు దుకాణం షట్టర్ లు తాళాలను పగలగొట్టి షాపుల్లోకి ప్రవేశించాడు.

2లో...



# విష జ్వరాలతో మంచం పట్టిన జూపెడ

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** తిరుమలాయపాలెం మండలంలోని దుబ్బ జూపెడ గ్రామంలో సుమారుగా ముప్పై మంది విష జ్వరాల బారిన పడ్డారు.గత రెండు వారాలుగా ఒక్కొక్కరు నీరసించిపోయి విపరీతమైన జ్వరం,ఒళ్లు నొప్పులు,కీళ్ల నొప్పులతో బాధపడుతూ మంచాన పడ్డారు.ఒకరిద్దరు నుండి మొదలైన జ్వరం కాస్తా ముప్పై మంది వరకు సోకి మలేరియా,డెంగ్యూ వంటి విష జ్వరాలుగా మారాయి.ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న అనంతరం కొందరికి తగ్గు ముఖం పట్టగా మరికొందరు ఇంకా బాధపడుతూనే ఉన్నారు.

**పారిశుద్ధ్య నిర్వహణలో కార్యదర్శి నిర్లక్ష్యం ..**

పారిశుద్ధ్య నిర్వహణలోపంతోనే జూపెడ గ్రామంలో ప్రజలు మంచాన పడ్డారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.వీధుల్లో ఎక్కడ చూసినా బురద,చెత్తా చెదారం ఉందని,శుభ్రం చేపించి చెత్తను తీయించి బ్లీచింగ్ చల్లాలని అనేక సార్లు చెప్పిన వినిపించుకోలేదని వాపోయారు.రెండు వారాల క్రితమే గ్రామంలో ఒకరిద్దరు జ్వరం బారిన పడిన విషయాన్ని స్వయంగా చెప్పిన పట్టించుకోలేదని




ఫలితంగా ముప్పై మందికి పైగా గ్రామస్తులు విషజ్వరాలతో మంచం పట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాలం తీరిన నాసిరకం బ్లీచింగ్ ను వీధుల్లో చల్లించారని స్థానికులు మండి పడుతున్నారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్పందించి ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంతో పాటుగా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన కార్యదర్శి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా గ్రామంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# వీఎం బంజరలో అర్ధరాత్రి చోరీ

మొదటి పేజీ తరువాయి

రెండు షాపుల్లో చోరీకి పాల్పడ్డాడు. సుమారు రూ. 20వేల నగదు అపహరించినట్లు బాధితులు పేర్కొన్నారు. చోరీ అనంతరం దుండగుడు ఫోటో స్టూడియో ప్రసాద్ చెందిన ద్విచక్ర వాహనాన్ని అపహరించి పెట్రోలు అయిపోవడంతో గ్రామ శివారులో వదిలి పారిపోయి నట్లు వీఎం బంజర్ పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారు. చోరీ దృశ్యాలు సీసీ కెమెరాలలో రికార్డు అయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు సిసి ఫుటేజ్ ల ఆధారంగా ఎస్సై కే. వెంకటేష్ దర్యాప్తు చేపట్టారు. సిసి ఫుటేజ్ లో దుండగుడు లోకల్ వ్యక్తి కాదని చుట్టుపక్కల పోలీస్ స్టేషన్లో విచారణకు ఆదేశించామని త్వరలోనే నిందితుడిని గుర్తిస్తామని ఎస్ ఐ కే. వెంకటేష్ తెలిపారు.

# మునగ సాగుపై రైతులు దృష్టి సారించాలి

**మండల కిసాన్ జిల్లా అధ్యక్షుడు బొర్రా సురేష్**



**చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల ప్రజలు మునగసాగుపై దృష్టి సారించి అధిక లాభాలు పొందాలని కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొర్రా సురేష్ అన్నారు. బుధవారం బెండలపాడు గ్రామంలోని నర్సరీలో పెంచుతున్న ములగ మొక్కలను సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యాన పంటల్లో భాగంగా ములగసాగు రైతులకు ఎంత లాభదాయకం అన్నారు. ములగ కాయలే కాకుండా ములగ ఆకు తినడం వల్ల కూడా ఎన్నో అనారోగ్య సమస్యల నుంచి విముక్తి కలుగుతుందన్నారు. ములగ సాగుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకం కూడా అందిస్తుందని దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వీసం నాగభూషణం, మల్లం కృష్ణయ్య, బోడ శ్రీను, కాక రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ తక్షణమే రుణమాఫీ చేయాలి





**- పహాణీల ద్వారా తీసుకున్న రుణాలను కూడా రద్దు చేయాలి**

**- రెవిన్యూ కార్యాలయం ఎదురుగా బిఆర్ఎస్ నిరసన**

**చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) –** రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ చేయాలని చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు) డిమాండ్ చేశారు. బుధవారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసారు. అనంతరం రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ ఎస్కే అక్బర్ బాబాకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత నియోజవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రైతుల పక్షాన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పంటలను మాఫీ పట్టాదార్ పాస్ పుస్తకంతో సంబంధం లేకుండా అర్హులైన వారందరికీ రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పట్టాదారు పుస్తకాలు లేని ఎంతోమంది సన్న చిన్నకారు రైతులు పహనీలు ద్వారా రుణాలు పొందారని అలాంటివారికి రుణమాఫీ చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే పహానిల ద్వారా రుణాలు పొందిన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, గానుగపాడు సొసైటీ డైరెక్టర్ మండల ఉపాధ్యక్షులు ఉన్నం నాగరాజు, జిల్లా నాయకులు మేడా మోహన్‌రావు, మండల రైతు సంఘం నాయకులు నరుకుల్ల అప్పాజీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు పాండ్ల అంజన్నరావు, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కేలోత్ శ్రీనివాస్‌నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెం వెంకటేశ్వర్లు, జానకి రాములు, ఉగ్గం శీను, చోటు, ఎలమందల లక్ష్మణరావు, పటేల్, తంబళ్ల మంగయ్య, ఈ.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా అరెస్టు చేసిన పిడిఎస్‌యు నాయకులను వెంటనే విడుదల చేయాలి

**పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్**

**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** విద్యారంగానికి కావలసిన నిధులను సమకూర్చాలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడి చేపట్టిన ఆ సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం, అన్యాయమని వెంటనే విడుదల చేయాలని పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ ప్రభుత్వాన్ని బుధవారం డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని కోరుతూ తెలంగాణ అసెంబ్లీలో రేపు ప్రవేశపెట్టే బడ్జెట్లో ఈ మేరకు కేటాయింపులు చేయాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని పిలుపునిచ్చిందన్నారు. ఈ సందర్భంగా శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడిలో పాల్గొన్న పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు బోనగిరి మధు, ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు, రాష్ట్ర నాయకులు నవీన్, ప్రణయ్, శ్యామ్, యశ్వంత్, నాగరాజు, మహేష్ తదితరులను అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. అరెస్టు చేసిన సుమారు 80 మంది వివిధ జిల్లాల పిడిఎస్‌యు నాయకులను వెంటనే విడుదల చేయాలని మండల అధ్యక్ష కార్యదర్శులు భూక్య లక్ష్మణ్, తోటకూరి సతీష్‌లు డిమాండ్ చేశారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత





**మొక్కలు విరివిగా పెంచుదాం సంపూర్ణ ఆరోగ్యంతో ఉందాం**

**వనమహోత్సవంలో ఎంపీపీ బాధావత్ శాంతి**

**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని, మొక్కలను విరివిగా పెంచి సంపూర్ణ ఆరోగ్యంతో ఉందామని ఎంపీపీ బాధావత్ శాంతి పిలుపునిచ్చారు. బుధవారం చుంచుపల్లి మండలంలోని బాబుక్యాంప్ హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు నీరజ జరిగిన వనమహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపిపి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో వనమహోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశములతో మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో టాల్ ప్లాంట్లు, మెడిసినల్ ప్లాంట్లు, కిచెన్ గార్డెన్ ప్లాంట్లు మొత్తం 12 పిట్లలో ఒక్కొక్క పిట్‌కు 9 మొక్కలు చొప్పున నాటారు. కలెక్టర్ ఆదేశానుసారం చింతా, వెలగా, కరివేపాకు, మునగా, ఉసిరి, మరియు తిప్పతీగ, నిమ్మగడ్డి, నేలఉసిరి, కలబంద, కనకాంబరం, మెట్ట తామర, గులాబీ, గన్నేరు, మందారం మొదలగు మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గుంటి సత్యనారాయణ ఎంఈఓ జుంకీలాల్, పంచాయతీ కార్యదర్శి కే.వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయురాలు నీరజ, ఈజీస్ టిఎ స్వాతి, పిఈటి స్టెల్లా, సునందిని, రమాదేవి, దస్తగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వివాదంలోని భూమి ప్రదేశము విచారణ



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామ రెవెన్యూలోని సర్వే నంబర్ 328అ1 లోని రెండు ఎకరాల ఇరవై కుంటల వివాదాస్పద వ్యవసాయ భూమిలో గిర్ధావర్ లహరి,సర్వేయర్ శివ బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రదేశంలో విచారణ నిర్వహించారు.బచ్చోడుకి చెందిన గొర్రెపాటి బొందయ్యకు తాతల కాలం నుండి వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిని గ్రామానికి చెందిన జక్కుల మల్లయ్య,జక్కుల లింగయ్యలు సాధాబైనమాలో తప్పుడు పత్రాలతో అక్రమంగా పట్టాదారు పాసుబుక్ చేయించుకుని తమ పై దౌర్జన్యం చేస్తూ భూమి మీదకు రానివ్వడం లేదని డిల్లీలోని జాతీయ ఎస్సి,ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు పై స్పందించిన రెవెన్యూ శాఖ అధికారులు విచారణ చేపట్టి చుట్టుపక్కల రైతులు,సాక్షుల నుండి వివరాలు సేకరించి వాంగ్మూలం నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫిర్యాదు రైతు గొర్రెపాటి బొందయ్య,గొర్రెపాటి వీరస్వామి,నందిపాటి ఉపేందర్,జక్కుల లింగయ్య,జక్కుల మల్లయ్య,వల్లెపు భిక్షం,గొర్రెపాటి భిక్షం,ఆడేపు నాగేష్,తావుర్యా,పల్లె వెంకన్న తదితర రైతులు పాల్గొన్నారు.

# జడ్పీటిసి పైడి సహాయ సహకారాలు మరవలేనివి

### –సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ సోయంప్రసాద్





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –**

ఎంపీపీ పదవీ చేపట్టిన నాటి నుంచి పదవీకాలం పూర్తయ్యేంతవరకు ప్రజాసేవ చేయడానికి స్థానిక జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు చేసిన సహాయ సహకారాలు మరువలేనివని ఎంపీపీ సోయం ప్రసాద్ అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటిసిల పదవీకాలం పూర్తికానున్న సందర్భంలో చివరి సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ సోయం ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండలంలో ఉన్న పలు శాఖల అధికారులు తమ శాఖల పని విధానాన్ని, చేసిన అభివృద్ధిని అధికారులకు ప్రజాప్రతినిధులకు వివరించారు. అనంతరం ఎంపీపీ సోయం ప్రసాద్ మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు రాజకీయాలు తెలియవని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావును ఆదర్శంగా తీసుకొని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాలలోకి వచ్చానని అన్నారు. ఎంపీటీసీగా గెలుపొంది ఎంపీపీ పదవి చేపట్టిన తర్వాత కొన్ని సందర్భాలలో ప్రజాసేవ పనితీరుపై సమాచారాన్ని అడిగిన వెంటనే జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావులు తగు సలప ాలు సూచనలు ఇచ్చి నాటి నుండి నేటి వరకు తనను వెన్ను తట్టి నడిపి ంచిన వారికి సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎంపీటీసీలు గెలుపొందిన తర్వాత ప్రజా పాలనలో సముచిత స్థానం కల్పించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు ఇదే వేదికపై మొరపెట్టుకున్న ఎంపీటీసీల గోడును ఎవరు పట్టించుకోలేదని ఈ క్రమంలోనే తమకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు సంపూర్ణంగా సేవ చేయలేకపోయామని ఆయన అన్నారు. కళ్యాణ లక్ష్మి దరఖాస్తులపై సంతకాలకే ఎంపీటీసీలను పరిమితం చేశారని ఆయన వాపోయారు. రానున్న కాలంలో ఓట్లు వేసి గెలిపించిన ప్రజా ప్రతినిధులకు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వైస్ ఎంపీపీ దారా తెలిపారు. ఈ దిశలోనే ఆగస్టు ఆరో తేదీ నాటికి, ఎంపీట ీసీలు, ఏడో తేదీ నాటికి జడ్పిటిసి పదవి కాలం పూర్తవుతున్న సందర్భ ంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధ ులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, ఎంపీటీసీలను, జడ్పిటిసి పైడి వెంకటేశ ్వరరావును పూలమాలలతో శాలువాల తో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, కాంగ్రె స్ నాయకులు దొడ్డా ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మండల కాంగ్రెస్ నాయకులు రావు గంగాధరరావు, చిన్న శెట్టి యుగంధర్,ఎర్రగొర్ల రాధకృష్ణ, చామర్తి గోపి శాస్త్రి, కాసాని నాగప్రసాద్,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కెవి సత్యనారాయణ, ఎర్రా వసంతరావు, ఎల్లిన మురళి, కొరసా సాగర్, ముళ్ళపూడి వెంకటేశ్వ రావు, తాసిల్దార్ నరేష్, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి రామారావు, సిడిపిఓ జ్యోతి, పాల్గొన్నారు.

# మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీ కార్య దర్శులు బదిలీ



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

గత నాలుగు సంవత్సరాలుగా మండలంలోని వివిధ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న రమేష్( రాయపాడు), సతీష్(వెంకటాపురం), జీవన్ (అడవి రామాప ురం), వెంకటేశ్వర్లు (రాగాపురం) ప్రభుత్వ ఆదేశానుసారం వివిధ మండలాలకు బదలి అయిన సందర్భంగా బుధవారం వారిని రిలీవ్ చేయటం జరిగినది స్తానిక ఎంపీఓ ఇంచార్జ్ ఎంపిడిఓ బత్తిన శ్రీని వాసరావు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులుగా వారు చేసిన సేవలు మరువలేనివని ముఖ్యంగా కరోణ సమయంలో భారీ వర్షాలు వరదలు సందర్భంగా ఇంకా ఎన్నో కార్యక్రమలలో స్వచ్ఛందంగా పాల్గొంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలు చేయడంలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎప్పటికీ మరువరానిదని జెట్పీటీసి కొమరం హనుమంతరావు, ఎంపీపీ.మంజు భార్గవి, వైస్ ఎంపీపి రేసు ఎల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్ నరేష్ పంచాయతీ కార్యదర్శులు అన్వేష్ నాగరాజు విజయ్ కుమార్ త్రివేణి జూనియర్ సహాయకులు నాగేశ్వర రావు కార్యాలయ సబార్డినేటర్. ఎస్కే మునీర్ . దాసు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన వ్యక్తి కేటీఆర్

### – కేటీఆర్ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, దిండిగల రాజేందర్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–**

తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన వ్యక్తి, ఐటీ మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ హరి సింగ్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. కేటీఆర్ జన్మదిన సందర్భంగా స్థానిక అయిత ఫంక్షన్ హాల్ లో జరిగిన కేక్ కటింగ్, తల సేమియా వ్యాధిగ్రస్తులకు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో వారు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆగమైపోయిన తెలంగాణను రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపారని అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు వారు పళ్ళు, పాలు, రొట్టెలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు లక్కినేని సురేందర్, సిలివేరి సత్యనారాయణ, దేవిలాల్ నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు తోట లలితా శారద, కడగంచి పద్మ,సంద బిందు, చీమల సుజాత, వాంకుడు తార, కోఆప్షన్ సభ్యులు మసూద్, పార్టీ ఇల్లందు మండల అధ్యక్షులు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి కె. రేణుక టికులపల్లి మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, ఇల్లందు మండల ఉపాధ్యక్షులు దేరంగుల పోశం, ఎంపీపీ దాస్యం ప్రమోద్, టిఆర్ఎస్ పార్టీ ఇల్లందు మండల ఇన్చార్జి యలమద్ది రవి, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె ఘాజీ, పొడుగు సుగుణ, మూడు హనుమాన్, ఒడ్డుగూడెం సురేష్, రమేష్, ఆయిల్ రమేష్ ,ప్రసాద్ ,కుమార్, ఉపేందర్ ,లస్కర్, పూదూరి లక్ష్మీనారాయణ ,కమురుద్దీన్ ,రామ్ నాయక్ ,అజ్మీర నాగేందర్, టేకులపల్లి యూత్ ప్రెసిడెంట్ శివకృష్ణ ,ఎంపీటీసీ భూక్యా,బాలకృష్ణ ,ఉద్యమ నాయకులు కుమ్మరి రవి, కుమార్, భూక్యాలాలు, పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి కృష్ణయ్య, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు ఎండి జాఫర్ హుస్సేన్, 11వ వార్డు కౌన్సిలర్ జే కే శ్రీను, పట్టణ కమిటీ నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు ,లాల్ సింగ్, అబ్దుల్ నబీ , ప్రచార కార్యదర్శి గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, రాచపల్లి శ్రీను ,నారపాక వసంతరావు, ఆదూరి రవి, చాంద్ పాషా, సన రాజేష్ ,సర్దార్, వంగ సునీల్, కడగంచి వీరస్వామి, శ్రీకాంత్, గడ్డి శ్రీను, గండమల్ల రామకృష్ణ, సత్యనారాయణ, జయరాం ,కత్తి కాంతారావు ,పట్టణ మహిళా కమిటీ నాయకురాలు నెమలి ధనలక్ష్మి, కొక్కు సరిత, చంద్రావతి నారాయణమ్మ ,భవాని, యువజన నాయకులు మునిగంటి శివ ,నెమలి కుమార్, స్వామి ,పాలడుగు రాజశేఖర్, ఈదుల ముత్తయ్య, ఇమ్రాన్, నీలం రాజశేఖర్, చిన్నారి, ఇంతియాజ్, రామ్లాల్ పాసి, అశోక్ బాబులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర పోరాట యోధుడు రావులపల్లి నాగభూషణం

### – ఏజెన్సీలో సిపిఐ అభివృద్ధికి నిరంతర కృషి చేసిన మహనీయులు

### – సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి



**భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)–**

ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి నిరంతరం పోరాటం చేసిన యోధుడు రావులపల్లి నాగభూషణం అని సిపిఐ రాష్ట్ర సమితి కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. రావులపల్లి నాగభూషణం 9వ వర్ధంతి సభ స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకులు మారేడి శివాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. అనంతరం కల్లూరి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పేదల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం ఉక్కు కుడికిలి బిగించి అధికారుల మెడలను వంచి పరిష్కార మార్గాలు చూపారని చెప్పారు. పొగాకు రైతులు సమస్యలతో పాటు ఏజెన్సీ రైతాంగ సమస్యలను తీర్చేందుకు పోరాటాలు చేశారని, ఎందరో పేదలకు భూములు పంచి అందరి గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయారన్నారు. దుమ్ముగూడెం మండలం కేంద్రంగా గిరిజన గ్రామాల్లో నిరంతరం తిరుగుతూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందారని చెప్పారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ పార్టీ నిర్మాణం కోసం ఎన్నో త్యాగాలు చేశారని, ఆయన చేసిన కృషి వల్లనే ఏజెన్సీ ప్రాంతంలో ఎర్రజెండా రెపరెపలాడిందని చెప్పారు. పేదల పక్షాన నిలబడుతూ తుది శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ జెండాను మోసారని, 76 ఏళ్ల వయసులో తుది శ్వాస విడిచారని అన్నారు. ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త రావులపల్లి నాగభూషణం ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, మహేష్, కొండబాబు, త్రిమూర్తులు, సాధనపల్లి సతీష్, పితాని మనస్సే, కొక్కిరేణి అశోక్ కుమార్, కంభం మెట్టు శ్రీనివాస్, ఎండి వలి, కవిటపు మహేష్, కరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరద ముంపు నుండి ఏ.ఎం.సీ కాలనీ ని రక్షించాలి -సిపిఎం విజ్ఞప్తి...






**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –**

గోదావరి వరద ముంపు నుండి ఏఎంసీ కాలనీ ని రక్షించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ అధికారులకు విజ్ఞప్తి చేసింది. ఈరోజు ఏఎంసీ కాలనీలోకి చేరిన వరద ప్రాంతాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ కరకట్ట స్లుఈస్ లు లీక్ అవ్వడంతో వచ్చిన వరద, పట్టణంలో నుండి వస్తున్న వర్షపు నీటి వరద కారణంగా ఏఎంసీ కాలనీ శివారు కుటుంబాల వద్దకు వరద నీరు చేరిందని అన్నారు. ఇంకా వర్షాలు పడినా,గోదావరి పెరిగినా కాలనీ ముంపు గురయ్యే ప్రమాదం ఉందని తక్షణమే అధికారులు స్పందించి ముంపుకు గురి కాకుండా తగు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా కాలనీ చుట్టూ వరద నీరు చేరి ఉండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. కరకట్ట స్లోయిస్ లీకు ద్వారా వస్తున్న వరదను మోటార్ల ద్వారా తోడి కాలనీ ముంపుకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. తక్షణమే ఏ.ఎం. సి కాలనీలో అంటురోగాలు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లాలని, మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు పుస్తెల జ్యోతి శాఖ కార్యదర్శి అల్లాడ సత్యవతి పార్టీ సభ్యులు సీత, రమాదేవి, కృష్ణవేణి, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ రుణమాఫీ చేయాలి..

## -గుంపెన సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్ రావు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** మండలంలో ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వం రుణమాఫీ చేయాలని గుంపెన సహకార పరపతి సంఘం(సొసైటీ) అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు కోరారు. బుధవారం మండలంలో ఉన్న పలు రైతులు సొసైటీ అధ్యక్షుడు తో కలిసి సొసైటీ కార్యనిర్వహణ అధికారి సున్నం వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలోని పలువురు రైతులు పహానితో గుంపెన సొసైటీలో వ్యవసాయ రుణాలు తీసుకున్నారని, ఆ రుణాలు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, పట్టా పాస్ పుస్తకం ఉన్నవారికి మాత్రమే రుణమాఫీ అయిందన్నారు పహానితో రుణం తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వినతి పత్రంలో పేర్కొని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, సొసైటీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ఎన్డీఆర్ఎఫ్ బృందం అవగాహన సదస్సు




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** వరదల సమయంలో తీసుకోవలసిన చర్యలపై కళాశాల విద్యార్థులకు ఎన్డీఆర్ఎఫ్ బృందం అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ కళాశాలల విద్యార్థులకు వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, టెన్త్ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ విజయవాడ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర కుమార్ తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వరదల సమయంలో లోతట్టు ప్రాంత ప్రజలను రెవెన్యూ సిబ్బంది అప్రమత్తం చేయాలని, అనంతరం పునరావాస కేంద్రానికి తరలించాల్సిన ప్రజలను గుర్తించాలని తెలిపారు. ఉరుములు, మెరుపులు, వడగళ్ల వాన, కుంభవృష్టి ,బలమైన గాలులు, వరదల్లో చేయవలసిన, చేయకూడని పనులపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. వరదల సమయంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎలాంటి జాగ్రత్తగా తీసుకోవాలి అనే అంశాలను తెలిపారు. వరదల్లో చిక్కుకున్న వారిని ఎలా రక్షించాలో వివరించారు. యువతకువరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి తగిన అవగాహన అవసరమని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులకు వరదల సమయంలో తీసుకోవలసిన చర్యలపై తగిన శిక్షణ కల్పిస్తామని తెలిపారు.

# పాఠశాలలో ఆటల దినోత్సవం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యాశాఖ పిలుపు మేరకు బుధవారం శిక్ష సప్తాహ్ లో భాగంగా మూడో రోజు బొమ్మనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్పోర్ట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు చెస్, క్యారమ్స్, టెన్నికాయిట్, స్కిప్పింగ్, బాడీ పార్ట్స్ తదితర ఆటలు ఆడించి, క్రీడల ప్రాధాన్యత గురించి, పోటీ పరీక్ష ల్లో, ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా గురించి హెచ్ఎం, ఎం.జ్యోతిరాణి విద్యార్థులకు సవివరంగా తెలిపారు. ఆరోగ్యకర జీవితానికి క్రీడలు ఎంత దోహద పడతాయని భవిష్యత్ కు ఎంత మేలు చేస్తాయో వివరించారు. ఈనెల 29 వరకు జరగనున్న ఈ శిక్ష సప్తాహ్ లో భాగంగా ప్రతిరోజు జరిగే కార్యక్రమంలో జాతీయ విద్యా విధానం అమలులోకి వచ్చి నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా,ఈ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర విద్యా శాఖలు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఈ స్పోర్ట్స్ డే నిర్వహించడం జరిగిందని హెచ్ఎం, ఎం.జ్యోతిరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఆర్పీ టీచర్ నీరజ, వాలంటీర్ శారద లు పాల్గొన్నారు.

# ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

## - రెండు గంటల పాటు గదులన్నీ క్షుణ్ణంగా తనిఖీ

## - ఆస్పత్రి అధికారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్

**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)-** ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రికి గదులన్నీ తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ హర్షవర్ధన్, ఆర్ఎంఓ రామ్ నివాస్ లు ఆస్పత్రి కి కావలసిన ఇతర సౌకర్యాలను గురించి వివరించారు. స్లాబ్ నుండి అక్కడక్కడ నీళ్లుదిగి గోడలు నిమ్ము వస్తుందటాన్ని స్వయంగా చూసిన కలెక్టర్ కొద్ది రోజుల్లోనే మరమ్మత్తులు చేయిస్తానని చెప్పారు. దీని మూలంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవుతున్నదని డాక్టర్లు కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్యం పనులు ఈ వర్షాకాలం సీజన్లో మెరుగుగా ఉండాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఈ వర్షాకాలం సీజన్లో వివిధ రకాలైన జ్వరాలు, ఒళ్ళు నొప్పులతో వచ్చే రోగులకు సరైన వైద్య సేవలను అందించాలని ఆయన ఆదేశించారు. ఆసుపత్రి చుట్టూ ఉన్న ఖాళీ స్థలంలో పళ్ళ చెట్లను, మునగ చెట్లను పెంచాలని సూచించారు. సౌకర్యాల విషయంలో తాను ప్రభుత్వంతో మాట్లాడి కావాల్సిన నిధులను మంజూరు చేయిస్తానని అన్నారు. అదేవిధంగా రోగులకు కావలసిన ఔషధాలను సైతం కొద్ది రోజుల్లో సమకూరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఆసుపత్రి




సూపరిండెంట్ డాక్టర్ హర్షవర్ధన్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్ నివాస్, హెడ్ నర్స్ ఫర్జానా, తాసిల్దార్ కోట రవికుమార్, ఎంపీడీవో ధన్సింగ్, మున్సిపల్ కమిషనర్ యాదగిరి , పోలీసు ఏఎస్ఐ. కొత్త నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాన్ఫరెన్స్ హాలు, ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెంలోని లక్ష్మీదేవి పల్లి మండలంలో హేమచం ద్రాపు రంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాలు, ఓపెన్ జిమ్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ప్రారంభించారు. ముందుగా ఈ ప్రారంభోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఎస్పీ పాల్గొన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది వివిధ సందర్భాలలో సమావేశమయ్యేందుకు వీలుగా కాన్ఫెరెన్స్ హాలును ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేసారు. జిల్లా ఆర్మడ్ రిజర్వ్ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బందికి వ్యాయామం చేసుకునేందుకు వీలుగా ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు. అనంతరం నిర్మాణంలో ఉన్న పోలీసు అధికారుల విశ్రాంత భవనాన్ని పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి, ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివ ప్రసాద్, సత్యనారాయణ, నాగరాజు రెడ్డి, జితేందర్, ఆర్ ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, లాల్ బాబు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పునస్కరించుకొని బుధవారం చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చంద్రుగొండ ప్రధాన సెంటర్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి యువతలో ఐకాన్ గా నిలిచారని. అదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కూడా మరెన్నో పదవులు అలంకరించి రాష్ట్ర ప్రజల తరఫున నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, గానుగపాడు సొసైటీ డైరెక్టర్ మండల ఉపాధ్యక్షులు ఉన్నం నాగరాజు, జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, మండల రైతు సంఘం నాయకులు నరుకుల్ల అప్పాజీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు పొండ్ల అంజన్నరావు, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కేలోత్ శ్రీనివాస్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెం వెంకటేశ్వర్లు, జానకి రాములు, ఉగ్గం శీను, చోటు, ఎలమందల లక్ష్మణరావు, పటేల్, తంబళ్ల మంగయ్య, ఈ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## వినాయక మందిరంలో అభిషేకాలు



వైరా.సూర్యమేజర్ న్యూస్:ఃః-
వైరా లోని వరసిద్ధి వినాయక మందిరంలో గజానన సంకటహర చతుర్దశి పూజలు అభిషేకాలుప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి నెలలో వచ్చే సంకటహర చతుర్దశి బుధవారం నాడు రావడం చాలా విశిష్టమైనదని పూజారి రాము తెలిపారు. ఓం గజనన గణపతియే నమః అనే మంత్రాన్ని 21సార్లు భక్తులు జపించి స్వామివారికి గరికిన సమర్పించారు అనంతరం మందిరంలో గోత్ర నామాలతో పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్ వెంపటి రంగారావు సెక్రెటరీ మాదినేని లక్ష్మణరావు కోశాధికారి రంగా సత్యనారాయణ వినాయక మందిరం గౌరవ అధ్యక్షులు పుప్పాల అనంతరామయ్య లగడపాటి బోసు పోలా వేణు శేషు కుమారి ఏడు నూతల శ్రీదేవి మిట్టపల్లి నరసింహారావు సుధా కమిటీ సభ్యులు రేచర్ల పుల్లయ్య భక్తులు తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళలకు"కుట్టు మిషన్"అందజేత

వైరా.సూర్యమేజర్ న్యూస్:ఃః-





వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ ను రాయతీతో నిరుపేద మహిళ అయిన బీసీ కాలనీ చెందిన గోగుల రేణుకకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ గాట్ అంబాసిడర్ డాక్టర్ కాప మురళీకృష్ణ చేతుల మీదుగా బుధవారం సాయిబాబా మందిరంలో జరిగిన కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఆర్థికంగా వెనకబడిన మహిళలకు జీవనోపాధి కోసం రాయితీతో కూడిన కుట్టు మిషన్ లను అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వర రావు క్లబ్ మహిళ సభ్యురాలు మాదినేని సునీత చెరుకూరి శ్రీనివాసరావు కట్ల సురేష్ వై.బుచ్చి రామారావు ఓర్సు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు....



చింతకాని సూర్య మేజర్ న్యూస్:-
చింతకాని మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు పొనుగోటి రత్నాకర్ యువజన విభాగం అధ్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్ , నాయకులు వేముల నర్సయ్య, గడ్డం శ్రీను.సామినేని అప్పారావు, షబ్బీర్ డేవిడ్ నన్ను కోటేశ్వరావు, ఆకులు మాధవరావు, శెట్టి జనార్ధన్, పట్టేటి గోపయ్య దేవాళ్ళ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మేకల మల్లిబాబు యాదవ్



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్
రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జాబితాలో తమ పేరు ను తెలుసుకోవాలని, కామేపల్లి డిసిసిబి పరిధిలో 934 మంది రైతులకు రుణమాఫీ మంజూరు అయిందని, దీనికిగాను రెండు కోట్ల 43 లక్షల 780 రూపాయలు రైతు రుణమాఫీ జరిగిందని డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం తెలిపారు. బుధవారం కామేపల్లి డిసిసిబి ని డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తో పాటు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహించిందని, గిట్టుబాటు ధర లేక, అప్పులతో సతమతమయ్యారని, డిసిసిబి బ్యాంకులో పాస్ పుస్తకాలు తాకట్టుపెట్టి తీసుకున్న రుణాలను బలవంతంగా రికవరీ చేసిందని, కానీ మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమం చేపట్టిందని, ఈ కార్యక్రమం దేశంలోనే అతి గొప్ప రైతు కార్యక్రమంగా నిలిచిపోయిందని వారు అభివర్ణించారు. ఎంత లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ రైతు పక్షపాతిక కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికి నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రామస్వామి, సొసైటీ సీఈవో నాగయ్య, బ్యాంక్ సిబ్బందిచైర్మన్ డైరెక్టర్ ను శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బందితోపాటు పుచ్చకాయల అప్పారావు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు

## పేదలకు వ్యతిరేక బడ్జెట్ - వ్యాకాస సభ్యులు గాయం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...
పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఈ బడ్జెట్ వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదలకు వ్యతిరేకమైన బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు అన్నారు. ఈ బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు విదేశీ పెట్టుబడిదారుల సంతృప్తి పరచడం తప్ప దేశంలో ఉన్న ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదన్నారు. ఆహార ఉత్పత్తి ధరలు 3.8 నుండి 7.5 శాతం కు పెరిగాయన్నారు. గత బడ్జెట్లో ఆహార భద్రతకు 2.12 వేలకోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్లోరూ. 2 వేల కోట్ల రూపాయలకు తగ్గించిందన్నారు. ఈ కేటాయింపులు చూస్తే ఆహార భద్రతను పూర్తిగా విస్మరించినట్టుగా ఉందన్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో ప్రకారం రైతుల ఆత్మహత్యల కంటే గ్రామీణ పేదల ఆత్మహత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో 70 శాతం గా ఉన్న ఉపాధి కూలీలకు గత బడ్జెట్లో 86 వేల కోట్లు.. ఈ సంవత్సరం కూడా 86 వేల కోట్ల రూపాయలు కేటాయించి చేతులు దులుపు కున్నారన్నారు. వాస్తవంగా ఉపాధి హామీ కూలీలకు రెండు లక్షల కోట్లు రూపాయలు కేటాయించాల్సి ఉందన్నారు. ఉపాధి కూలీల వేతనాలు పెంపు వ్యవసాయ కార్మికుల కూలీల పెంపు వంటి ప్రతిపాదనలు బడ్జెట్లో లేకపోవడం సిగ్గుచేటని గాయం విమర్శించారు.

## చింతకాని మండల కేంద్రంలో అంబులెన్స్ సౌకర్యం కల్పించండి....

### -బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి.....



చింతకాని సూర్య మెజర్ న్యూస్:-
ప్రస్తుత పరిస్థితులలో నిత్యం వాహనాల ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని అత్యవసర సౌకర్య నిమిత్తం మండల కేంద్రంలో అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని బిజెపి మండల అధ్యక్షుడు కొండ గోపి అన్నారు. ఏదైనా అత్యవసర సందర్భం వచ్చినప్పుడు 108 కి ఫోన్ చేస్తే సంఘటన స్థలానికి చేరుకునేసరికి చాలా సమయం పడుతుందని తద్వారా ప్రమాద బారిన పడినవారు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు అధికారులు స్పందించి సమస్యను తీర్చాలని 108 అందుబాటులోకి తేవాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చింతకాని మండలంలో ఉన్నటువంటి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ప్రధాన డాక్టర్ అల్తాఫ్ కి వినతిపత్రం అందజేశారు. చింతకాని మండలం పరిధిలో మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం ఆటో సౌకర్యం లేకపోవడం వ్యవసాయ పనులు చేసే సందర్భంలో ఎన్నో సందర్భాలలో పాముకాటుకు గురైన వారు పడిన ఇబ్బందులను గుర్తు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమస్యను తీర్చాలని డాక్టర్ని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రయాణికులకు అలర్ట్

### - ఆగస్టు నెల 3 నుండి 11 వరకు మధిర స్టేషన్ వచ్చి వెళ్లే పలు రైళ్ల రద్దు



మధిర, సూర్య మేజర్ న్యూస్:
సికింద్రాబాద్ - విజయవాడ రైల్వే స్టేషన్ల మధ్య డబ్లింగ్, నాన్ ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. దీంతో, ఆగస్టు నెల మూడవ తేదీ నుండి 11వ తేదీ వరకు కొన్ని రైళ్లను పూర్తిగా రద్దు చేశారు. మరికొన్నింటిని పాక్షికంగానడుపుతున్నారుముఖ్యంగా సికింద్రాబాద్(ప్రతీరోజు నడిచే) నుండి విజయవాడ17406బీ డౌన్ కృష్ణ ఎక్స్ప్రెస్ ఆగస్ట్ నెల 03/08/2024 నుండి 11/08/2024 వరకు మధిర స్టేషన్ నుండి పోదు ఈ ట్రైన్ ను దారి మళ్లించినారు.17405 అప్ : కృష్ణ ఎక్స్ప్రెస్ 03/08/2024 నుండి 09/08/2024 వరకు మధిర స్టేషన్ కు రాదు దారి మళ్లించినారు.17202బీ17201 గోల్కొండ ఎక్స్ప్రెస్ ఆగస్టు నెల 05/08/2024 నుండి 10/08/2024 వరకు క్యాన్సల్ అయింది ఆయా తేదీలలో గోల్కొండ ఎక్స్ప్రెస్ మధిర స్టేషన్ కు రాదు 12764: డౌన్ పద్మావతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ 02/08/2024 నుండి 09/08/2024 ఈ రోజుల్లో మధిర స్టేషన్ నుండి వెళ్లదు దారి మళ్లించినారు 12763: అప్. పద్మావతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ 04/08/2024 నుండి 11/08/2024 వరకు మధిర స్టేషన్ నుండి వెళ్లదు ఈ ట్రైన్ కూడా దారి మళ్లించినారు ఈ మేరకు ప్రయాణికులు రైళ్ల రద్దును గమనించాలని రైల్వే అధికారులు తెలిపారు.

## కామేపల్లి మండలంలో పనిచేస్తున్న ఐసిడిఎస్ సిబ్బంది బదిలీ లు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

సాధారణ బదిలీల్లో భాగంగా ఐసిడిఎస్ కామేపల్లి ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న సూపర్వైజర్స్ మరియు ఆఫీస్ సిబ్బంది బదిలీ నిమిత్తం వెళ్ళుచున్నారని కామేపల్లి సిడిపిఓ ఎన్ దయామని ఒక ప్రకటనలో తెలిపారు.కామేపల్లి మండలంలో ఇద్దరు సూపర్వైజర్లు %దీ%. వెంకటమ్మ ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ కు %వీ%. పార్వతి కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్టుకు మరియు కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ టీ శ్రీనివాసరావు. ఖమ్మం డి డబ్ల్యు ఓ ఆఫీసుకు జూనియర్ అసిస్టెంట్స్ జి .కిరణ్ కుమార్ మధిర ప్రాజెక్టుకు వెంకటేశ్వర్లు సత్తుపల్లి ప్రాజెక్టుకు ఆఫీస్ సబార్డినేట్ జోసెఫ్ ఖమ్మం రూరల్ ప్రాజెక్టుకు బదిలీపై వెళుతున్నారు వీరందరిని ఈరోజు రిలీవ్ చేయడం జరిగిందిఅని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడిగా బాణోత్ శ్రీకాంత్

**-మూడో సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సేవాలాల్ సేన నాయకులు.**




**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**

సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడిగా బానోతు శ్రీకాంత్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవరం ఖమ్మంలో టి.టి.డి.సి లో ఏర్పాటు చేసిన జిల్లా సదస్సు, నూతన జిల్లా కమిటీ సేవాలాల్ సేన అంతిమ లక్ష్యం వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క గిరిజన బిడ్డ సేవాలాల్ మహారాజ్ ఆశయసాధన కోసం పని చేయాలన్నారు. మన తండాలో మన రాజ్యం రావాలంటే సద్గురు సేవాలాల్ మహారాజ్ బాటలో పయనించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పూర్తి హక్కులు గిరిజనులకే దక్కేలా ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని రూపొందించాన్నారు.గిరిజన అమరుల స్ఫూర్తితో గిరిజనలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బాణోత్ శ్రీకాంత్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోడ సాయి నాయక్ , ఉపాధ్యక్షులను, గౌరవ అధ్యక్షులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకో కన్వీనర్లు హుసేన్ నాయక్, వెంకన్న నాయక్ , ఉద్యోగ సేన భద్రాద్రి కొత్తగూడెం కన్వీనర్ బాలకృష్ణ నాయక్, మహబూబాద్ జిల్లా కన్వీనర్ నందు నాయక్, కొత్తగూడెం భద్రాద్రి జిల్లా కన్వీనర్ శివా నాయక్, పృధ్వి నాయక్, కౌసల్య బాయి, బాబు నాయక్, బాలకృష్ణ నాయక్, రాజేందర్ నాయక్, కుర్ర బాలాజీ నాయక్, సురేష్ నాయక్, మౌని నాయక్, బాదావత్ వినోద్ కుమార్ నాయక్, వినోదాభాయ్, కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడానికి నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం

**వైరా.సూర్యమేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం అన్యాయం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు కోలేటి నాగేశ్వరరావు విమర్శించారు. జులై 24న వైరాలో పాత బస్టాండ్ అంబేద్కర్ సెంటర్ లో కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన కోలేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపించడం దుర్మార్గమైనదని వివక్షతతో కూడుకున్నదని ఆయన విమర్శించారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి,వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి కొడంగల్ ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయమైన చర్యని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కేంద్ర బడ్జెట్లో పారిశ్రామికవేత్తలకు, బడా పెట్టుబడిదారీ వర్గాలకు అనుకూలంగా రూపొందించారని వారు మాత్రమే లబ్ధి పొందుతారని,పేద మధ్యతరగతి,ఉద్యోగ వర్గాలు, రైతులు, కార్మికులు ప్రయోజనం పొందేది శూన్యమేనని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి చూపించే మార్గాలు బడ్జెట్లో పొందుపరచలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరించడానికి మాత్రమే




దారులు వేశారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా బడ్జెట్లో వ్యవసాయ రంగానికి ఉపాధి రంగానికి మహిళా రంగానికి కార్మిక వర్గానికి విద్యారంగానికి ప్రభుత్వ పారిశ్రామిక రంగానికి, ప్రాజెక్టుల నిర్మాణానికి రోడ్లు కరెంటు, వైద్య రంగానికి అధికంగా నిధులు కేటాయించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కె అర్జున్ రావు, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర నాయకులు మంద సురేష్, డివిజన్ నాయకులు మక్కా రవీందర్, కే వెంకటేశ్వర్లు, గ్రేసమ్మ, గండికోట లక్ష్మణ్,రవితదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్

**- పేద, మధ్యతరగతి ప్రజలను మరిచిన కేంద్రం**

**- సిపిఐ నేత బాగం**

**ఖమ్మం సూర్య ప్రతినిధి :**



కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని ప్రోత్సాహకాలు ఎక్కడ పేర్కొనలేదనికార్పొరేట్లు, సంపన్న వర్గాలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ను రూపొందించారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, తెలంగాణ రాష్ట్రరైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగవ్యతిరేక బడ్జెట్గా ఉందని ఆయన అభివర్ణించారు. రూ.48 లక్షల కోట్ల బడ్జెట్ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ దేశంలోనూటికి 60 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగానికి మాత్రం కేవలం రూ.1.52 లక్షల కోట్లు మాత్రమేకేటాయించారంటే కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయ రంగం పట్ల ఉన్న వివక్షను తెలియజేస్తుందన్నారు. ఇప్పటికీ స్థూల జాతీయఉత్పత్తిలో 15 శాతం వాటా కలిగిన వ్యవసాయ రంగం బిజెపి హయాంలో కూనరిల్లు తుందని యావత్ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న బిజెపి వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ల పరం చేసే క్రమంలోనే బడ్జెట్లో వివక్ష ప్రదర్శించారనిహేమంతరావు తెలిపారు. పారిశ్రామిక రంగానికి, కార్పొరేట్ ఉత్పత్తులకు ప్రోత్సాహకాలు ప్రకటించిన కేంద్రం వ్యవసాయంరంగానికి మాత్రం కనీస ప్రోత్సాహకాలను ప్రకటించ లేదన్నారు. వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరల విషయం కనీసప్రస్తావనకు నోచుకోకపోవడం శోచనీయమన్నారు. ఆహార భద్రత విషయంలోను కేటాయింపులను తగ్గించిందన్నారు. గ్రామీణప్రాంత ఉపాధి కూలీల విషయంలోను కేటాయింపులను భారీగా తగ్గించిందని హేమంతరావు తెలిపారు. సంపన్న వర్గాలు,కార్పొరేట్ శక్తులు మాత్రమే నిర్మలా సీతారామన్కు కనిపించాయని హేమంతరావు ఆరోపించారు. పేద, మధ్యతరగతి ప్రజలను బతకనివ్వని స్థితికి కేంద్ర ప్రభుత్వం నెట్టివేసిందన్నారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగ పరిరక్షణకు సంఘటిత పోరాటాలు చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందని హేమంతరావు తెలిపారు.

## రెండు రెక్కలు ఆస్తి, చెమట చుక్కలే పెట్టుబడి

**- వ్యవసాయ కూలీల వేతనం పెంచాలి**

**- వ్యవసాయ కార్మికుల సంఘం రౌండ్ టేబుల్ సమావేశం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**





రెండు రెక్కలు ఆస్తిగా చమకుట చుక్కలే పెట్టుబడిగా భూమిపై పనిచేస్తూ పంటల పండిస్తూ సమాజంలో అందరికీ ఆహారం అందిస్తున్న వ్యవసాయ కూలీలు అర్ధాకలితో జీవిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మెరుగు సత్యనారాయణ, ఎర్ర శ్రీనివాసరావు అన్నారు. పెనుబల్లి మండలంలోని వియ్యం బంజర్ లోని ఆర్కే ఫంక్షన్ హాల్ నందు మండల వ్యవసాయ కార్మికుల సంఘం అధ్యక్షులు గాయం తిరుపతి రావు అధ్యక్షతన వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ కూలీ పనులు తగ్గిపోతూ సరైన వేతన కూలి అందక వ్యవసాయ కూలీలు అనేక ఆర్థిక ఇబ్బందులకు కుటుంబాలు గురవుతున్నాయని అన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అమలు చేయడంలో జాప్యం చేస్తున్నదని విమర్శించారు. సంవత్సరానికి రూ.12 వేలు, 150 రోజులు పని కల్పిస్తామని కూలి వేతనం రోజువారీగా 400 ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానం అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కూలీల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన కూలి రేట్ల అమలుకు రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా స్థాయిలో అమలయేటట్లు చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు వేతనం రూ.600 ఇవ్వాలని అన్నారు. వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ సమస్యలపై ప్రభుత్వ వాగ్దానాలపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చలమాల విట్టల్ రావు, గౌడ సంఘం నాయకులు వంగ గిరిజాపతి రావు, మల్లెల శ్రీనివాసరావు, వంగ నిరంజన్, నాయకపోడు జిల్లా నాయకులు రాసా శ్రీను, దత్తు, శ్రీనివాస్, రజక సంఘం జిల్లా నాయకులు పంతంగి వెంకటేశ్వరరావు, యాదవ సంఘం మండల నాయకులు నూనె గాంధీ, ప్రజా సంఘాల నాయకులు గుడిమెట్ల బాబు, అప్పారావు, కందే సత్యం, చావాల నేలమ్మ, గరిడేపల్లి లక్ష్మి, మధ్యాహ్న భోజన కార్మికుల మండల అధ్యక్షులు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో పుట్టపాక చేనేత వస్త్ర ఉత్పత్తుల ప్రదర్శనశాల

## -ప్రారంభించిన రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి

**ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్**

చేనేత రంగానికి పట్టుకొమ్మ 'పట్టుపాక'గా పేరుగాంచిన పుట్టపాక మహిళా చేనేత వస్త్ర ఉత్పత్తుల సహకార సంఘం ఆధ్వర్యంలోని పెవిలియన్ గ్రౌండ్ మైదానంలో శ్రీ సాయి చేనేత హస్త కళా ప్రదర్శన ఎగ్జిబిషన్ లో ఏర్పాటుచేసిన పుట్టపాక మహిళ చేనేత వస్త్ర ఉత్పత్తుల ప్రదర్శన మరియు విక్రయశాలను తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ పద్మశాలి సంఘం అధ్యక్షులు, 24 వ డివిజన్ కార్పొరేటర్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కళాకారులు తీర్చిదిద్దిన వస్త్రాలను ఆదరించాలని కోరారు. దక్షణ తెలంగాణ చేనేత రంగం లో మూలమైన ఉమ్మడి నల్లగొండ జిల్లా పుట్టపాక గ్రామంలో ఎంతోమంది చేనేత కార్మికులు తమ కళాఖండాలతో ఎన్నో పద్మశ్రీ అవార్డులు, జాతీయ ,అంతర్జాతీయ అవార్డులు సాధించారని అలాంటి పుట్టపాక గ్రామంలో చేనేత కార్మికులతో తయారుచేసిన వస్త్రాలతో ఖమ్మంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు, మహిళలు చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ ప్రదర్శనశాలను సందర్శించాలని ఆయన కోరారు. రాష్ట్ర చేనేత సహకార హ్యాండ్లూమ్ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సారథ్యంలో చేనేత రంగానికి మంచి రోజులు రాబోతున్నాయని, రైతు భరోసా అనంతరం చేనేత రంగానికి చేయూత నిచ్చే పలు కార్యక్రమాలను చేపట్టబోతున్నామని ఆయన చెప్పారు.తుమ్మల నాయకత్వంలో చేనేత



కార్మికులు ఉపాధి అవకాశాలు మెరుగుపడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. ఈ ప్రదర్శనశాలలో పుట్టపాక సిల్క్ , కాటన్ చీరలు – సీకో షర్టింగ్, కాటన్ క్లాత్స్, థెలియా చీరలు %ఢ% దుపట్టాలు, చున్నీలు,కాటన్ బెడ్ షీట్లు,దివాన్ సెట్లు, డ్రెస్ మెటీరియల్స్, టాప్స్, టవల్స్ %ఢ% కెర్చీఫ్ మొదలగు వస్త్రాలు లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్( టి యు డబ్ల్యూ జే ఐజేయు ) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, పుట్టపాక గ్రామ సర్పంచ్ సామల భాస్కర్,పుట్టపాక మహిళ చేనేత ఉత్పత్తుల సహకార సంఘం అధ్యక్షురాలు సామల విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గజం పుష్పలత, కోశాధికారి పానుగంటి పద్మ, టి రామకృష్ణ ,సామల హర్షిత్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా కొత్తపాడు వెంకటాపురం రోడ్డు మార్గం

## – ట్రాక్టర్ పై రోడ్డుపై ప్రయాణించి పరిశీలన, – కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ పెనుబల్లి మండలంలో పర్యటించారు. రైతుల సమస్యలను పరిశీలించారు. పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామంలో గుట్టపాడు నుండి ముగ్గు వెంకటాపురం రోడ్డు మార్గం పూర్తిగా పాడై అస్తవ్యస్తంగా తయారైందని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో స్పందించిన రాష్ట్ర కాంగ్రెస్ నేత మట్ట దయానంద్ రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. రైతులతో కలిసి ట్రాక్టర్ మీద ప్రయాణం చేసి రోడ్డు పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి తెలుసుకున్నారు. వెంటనే రోడ్డు మరమ్మత్తుల పనులు చేపట్టే చర్యలు తీసుకుంటామని







డాక్టర్ మట్టా దయానంద్ రైతులకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామ రైతులు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన ఆళ్ల అన్నపూర్ణమ్మ దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి వీరభద్రారెడ్డి, కావిటి సత్యనారాయణ, వసుమర్తి విశ్వనాధ్, శీలం వెంకటేష్ రెడ్డి, గూడూరు మాధవరెడ్డి, బొర్రా కోటేశ్వరరావు, గద్దె శ్రీను,పాకలపాటి సతీష్, కొప్పుల వెంకటేశ్వరరావు,ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ ముందు పోడు గిరిజన రైతుల ఆధ్వర్యంలో ఆందోళన

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్న్యూస్)–**

గిరిజన రైతు రుణాల కోసం గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఇల్లెందు యూనియన్ బ్యాంకు ముందు ఆందోళన నిర్వహించారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్య వీరభద్రం గిరిజన రైతులకు రుణాలు ఇవ్వకపోవడంతో రక్తం ప్రకటించిన రుణమాఫీ వర్తించకపోవడంతో తీవ్ర నష్టం జరిగిందని అది బ్యాంక్ అధికారులు స్పందించి యువజన రైతులకు రుణాలు ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం ద్వారా పోడు భూములకు హక్కు పత్రాలు సాధించుకున్న గిరిజన రైతులకు గత సంవత్సరం కాలం నుంచి రుణాలు ఇవ్వకుండా కాలయాపన చేసిన బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యానికి నిరసిస్తూ రైతులు ఆందోళన చేపట్టాల్సి వచ్చిందన్నారు. గతంలోని గిరిజన సంఘం పోరాట ఫలితంగా కొంతమందికి రుణాలు ఇచ్చి కొంతమంది ఇవ్వకుండా కొర్రీలు పెట్టి బ్యాంక్ అధికారులు రైతులకు నష్టపరిచారని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంకులో కొంతమంది అధికారులు దళారులను ఏర్పాటు చేసి, డబ్బులు ఇచ్చిన వారికి రుణాలు ఇచ్చారు అనే ఆరోపణలు వస్తున్నాయని దీనిపై బ్యాంకు ఉన్నంత స్థాయి అధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలనిఆయన డిమాండ్ చేశారు. అనంతరం బ్యాంక్



మేనేజర్ భూక్యా బాలకృష్ణ తన ఛాంబర్ లో భూక్యా వీరభద్రం తోపాటు సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఎస్,ఎ నబి సిపిఎం కారేపల్లి మండల కార్యదర్శి కే నరేంద్ర, తెలంగాణ గిరిజన సంఘం కారేపల్లి మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక్ లతో చర్చలు జరిపారు. జరిగిన లోపాన్ని సరిదిద్దుకొని వెంటనే ఈ నెల 30 తేదీ లోపు అందరికీ పంట రుణాలు అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతొ గిరిజన రైతులు తమ ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో ,గిరిజన సంఘం, సిపిఎం నాయకులు , పోడు రైతులు ,తాళ్లూరి కృష్ణ, అలేటి కిరణ్ ,సురభాక ధనమ్మ, బచ్చాల వెంకన్న, గుమ్మడి వెంకట నరసమ్మ, మాళోత్ హేమ్లా, బానోత్ రాజేష్, రమేష్, పార్వతి, రాములు, మూత్తమ్మ ,పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు వైద్యానికి వస్తూ రోడ్డు ప్రమాదం..

## –ఇరువురు వ్యక్తులు మృతి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 24) మండల పరిధి లోని మేకల తండా గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు..పాము కాటువేయటంతో చికిత్స కోసం ఆసుపత్రికి మోటర్ సైకిల్పై మరో వ్యక్తితో కలిసి వస్తూ కల్వర్టును ఢీ కొట్టి ఇరువురు మృతి చెందిన ఘటన బుధవారం కారేపల్లి మండలం మేకలతండాలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నా యి. మేకలతండాలో జాటోత్ సైదులు(32)గ్రామ సమీపంలోని తన వ్యవసాయభూమి వద్ద రేకుల షెడ్డు పనులు చేస్తున్నాడు. పనులు చేస్తుండగా సైదులును పాము కాటేసింది. వైద్యం కోసం భయంతో హడావిడిగా తన దగ్గర పని చేస్తున్న మహారాష్ట్రకు చెందిన వ్యక్తి ని మోటర్ సైకిల్పై ఎక్కించుకోని ఆసుప్రతికి వస్తున్న క్రమంలో మోటర్ సైకిల్ కల్వర్టును ఢీ కొట్టింది. మోటర్ సైకిల్ ఉన్న ఇరువురు తీవ్రగాయాల్కె పక్కనే పోలంలో పడిపోయారు.దీనిని చాలా సేపటి వరకు ఎవరు గమనించలేదు.తర్వాత చుట్టు పక్కల పోలాలకు చెందిన రైతులు వారిని గమనించి ఖమ్మం అసుపత్రి తరలించగా అప్పటికే వారు ఇద్దరు మృతి చెందారు.

# ట్రాన్స్ జెండర్స్ మార్పు గౌరవానికి కృషి

## – మురిగి మాత మహొత్సవంలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్







**సత్తుపల్లి / పెనుబల్లి**

**సూర్య మేజర్ న్యూస్....**

సమాజంలో ట్రాన్స్ జెండర్స్ మార్పు వారి ప్రగతి కోసం కృషి చేస్తామని డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. సత్తుపల్లి పట్టణంలో వెంగళరావు కాలనీ రోడ్ లో సత్తుపల్లి ట్రాన్స్ జెండర్స్ మేరీ మాలకమ్మ ఆధ్వర్యంలో మురిగి మాత మహొత్సవం సందర్భంగా ట్రాన్స్ జెండర్స్ సంప్రదాయ పూజ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ పాల్గొన్నారు. సత్తుపల్లి ట్రాన్స్ జెండర్స్ సమాజంలో వారు ఎదురుకుంటున్న సమస్యలను దయానంద్ కీ వివరించారు. ఈ సందర్బంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్ సమస్యలను ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెళ్తామని అన్నారు. సమాజంలో గౌరవం పెంచేలా విధంగా చర్యలు చేపడతామని సత్తుపల్లి నియోజకవర్గంలో ట్రాన్స్ జెండర్స్ సమాజం లో మార్పు ప్రగతి కోసం వారికీ అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని డాక్టర్ మట్టా దయానంద్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్ నాగుల్ మీరా,సత్తుపల్లి పట్టణ, కాలనీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ట్రాన్స్ జెండర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్షాన్ని ఏర్పరచుకొని ఏకాగ్రతతో ముందుకు వెళ్ళాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని, లక్ష్య సాధన దిశగా ఏకాగ్రతతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, రఘునాధపాలెం మండలం, వి. వెంకటాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో టాయిలెట్లు, త్రాగునీరు, లైటింగ్, ఫ్యాన్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత తదితర సౌకర్యాలు, ఉపాధ్యాయుల బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్ పరిశీలించి, మధ్యాహ్న భోజన తయారువాళ్ళతో సమస్యలు, వారి స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మమేకమై వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యతోనే ప్రతిఒక్కరికి సమాజంలో గౌరవం లభిస్తుందని, విద్య మనని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడుతుందన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. చదువు అనే నిచ్చెన తో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని ఆయన తెలిపారు. లక్ష్యం పెట్టుకొని, అట్టి లక్ష్యాన్ని నోట్ బుక్ లో వ్రాసుకొని ప్రతిరోజు చూసుకొని, ఆ దిశగా దృఢనిశ్చయం తో అడుగులు వేయాలని, లక్ష్య సాధన వరకు విశ్రమించవద్దని ఆయన తెలిపారు. ఉదయం అల్పాహారం తీసుకోవాలని, సరైన భోజనం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉన్ననాడే చక్కగా చదువుకోగల్గుతారని తెలిపారు. ఆటలపై దృష్టి పెట్టి, శారీరకంగా దృడంగా ఉండాలని ఆయన అన్నారు. ఇటీవల కల్వకుర్తిలో జరిగిన సౌత్ జోన్ క్రీడాపోటీల్లో ఫుట్ బాల్ క్రీడలో మూడో స్థానం పొందిన జట్టు బాలికలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆర్ఎంఓ రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు

# అమ్మ ఆదర్శ పాఠశాలల పెండింగ్ పనులు ఆగస్టులోగా పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్






**ఖమ్మం, (సూర్య బ్యూరో)**
అమ్మ ఆదర్శ పాఠశాలల మిగులు పనులు ఆగస్టు నెలాఖరు లోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేయా లని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ శాఖల వారిగా కేటాయించిన పాఠశాలలు, పనుల పూర్తిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద 955 పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టగా, 508 పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తయినట్లు, 447 పాఠశాలల అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ప్రతి 10 రోజులకు ఎన్ని పాఠశాలల పనులు పూర్తవుతాయో లక్ష్యం పెట్టుకొని, తదనుగుణంగా కార్యాచరణ చేయాలన్నారు. ఇచ్చిన టైం లైన్ కు కట్టుబడి పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులు అంతర్గతంగా సమీక్షలు చేసుకొని, రోజువారి పనుల పురోగతి జరిగేలా చూడాలన్నారు. పనులు తుది దశలో ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టి, వెంటనే పూర్తయ్యేలా చూడాలన్నారు. పనులు పూర్తయిన పాఠశాలల పనుల నమోదు వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో టిజి ఇడబ్ల్యూఐడిసి ద్వారా చేపట్టిన 177 పాఠశాలల అభివృద్ధి పనుల్లో 104 పనులు పూర్తి కాగా, 73 పాఠశాలల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇట్టి పనులు పీఆర్, ఆర్ అండ్ బి, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగాలు చేపట్టి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిధులకు ఎలాంటి సమస్యలేదని, పూర్తయిన పనులకు వెంట వెంట ఎంబి రికార్డ్ చేసి, చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇఇ సిహెచ్. వేణు, పీఆర్ ఇఇ లు వెంకట్ రెడ్డి, శ్రీరాం కోటి నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ ఇఇ కృష్ణలాల్, గిరిజన సంక్షేమ శాఖ డిఇ బి. రాజు, విద్యాశాఖ ప్రోగ్రాం అధికారి రామకృష్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం, (సూర్య మేజర్ న్యూస్):**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేసిన జ్యూట్ బ్యాగులను బుధ వారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించ డానికి ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని తెలిపారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలన్న సామాజిక బాధ్యతతో జ్యూట్ బ్యాగులను తయారు చేయించి పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. గత మూడు సంవత్సరాలుగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల జ్యూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం పాఠశాల సామాజిక బాధ్యతను తెలియజేస్తుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ, తమ పాఠశాలలో గత మూడు సంవత్సరాలుగా జ్యూట్ బ్యాగులను పంపిణీ చేస్తున్నామని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు తమ ప్రాంతంలోని ప్రజలకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖజానా కార్యాలయంలో బదిలీలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు భాగంలో ఖమ్మం జిల్లా ఖజానా కార్యాలయంలో వివిధ విభాగాలలో బదిలీలో వెళ్ళిన వారు వచ్చినవారు వివరాలు:అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్స్ విభాగంలో డి.టి. ఓ ఖమ్మం లో పనిచేస్తున్న టి.కృష్ణ కుమారి డి.ఎస్.టి మరిపెడ కుడి.టి. ఓ కొత్తగూడెం లో పనిచేస్తున్న బి.రాంబాబు డి.టి. ఓ-ఖమ్మం కు బదిలీలో రావడం జరిగింది .సబ్ ట్రెజరీ ఆఫీసర్స్ విభాగంలో డి.ఎస్.టి కార్యాలయం వైరా నందు పనిచేస్తున్న మోదుగు వేలాద్రి డి.టి. ఓ ఖమ్మం కు,డి.టి. ఓ ఖమ్మం లో పనిచేస్తున్న ఎల్లయ్య డి.ఎస్.టి వైరా కు బదిలీ అవడం జరిగింది.డి.టి. ఓ లో పనిచేస్తున్న కే. ఏ .డి.సాగర్ డి.టి. ఓ కొత్తగూడెం కు,డి.టి. ఓ కొత్తగూడెం లో పనిచేస్తున్న బి.నాగేంద్ర కుమారి డి.టి. ఓ ఖమ్మం కుడి.టి. ఓ కొత్తగూడెం లో పనిచేస్తున్న టి. వెంకటేశ్వర్లుఎస్.టి. ఓ మధిర కు ఎస్.టి. ఓ మధిర లో పనిచేస్తున్న అశోక్ రెడ్డి డి.టి. ఓ కొత్తగూడెం కు ఎడ్.టి. ఓ నేలకొండపల్లి పనిచేస్తున్న ఎన్ వి కృష్ణారావు ఎడ్.టి. ఓ ఇల్లందుకు ఎస్.టి. ఓ ఇల్లందు లో పనిచేస్తున్న కృష్ణయాదవ్ డి.టి. ఓ వరంగల్ కు ఎస్.టి. ఓ నేలకొండపల్లి కు మహబూబాద్ లో పనిచేస్తున్న హఫీజ్ బదిలీలోరావడం జరిగింది.అలాగే సీనియర్ అకౌంటెంట్ విభాగంలోసాయి ప్రవీణ్ డి. ఎస్ .టి.మరిపెడ దుర్గ ప్రసాద్ డి.ఎస్.టి వైరాకు రవీంద్రబాబు డి. ఎస్.టి.వైరా వినయ్ కుమార్, డి.ఎస్.టి మరిపెడ కే సంధ్యారాణి డి.టి. ఓ మహబూబాద్కే శ్రీనివాసరెడ్డి ఎస్.టి. ఓ ఇల్లందు సౌజన్య ఎస్ టి. ఓ మధిర సంగిరెడ్డి- ఎస్.టి. ఓ అశ్వరావుపేట ముర్తుజా హుస్సేన్ ఎస్.టి. ఓ ఇల్లందు వై.శ్రీనివాస్ రెడ్డి-ఎస్ .టి. ఓ నేలకొండపల్లి, జూనియర్ అకౌంటెంట్లు విభాగంలోశ్రీమతి శోభారాణి ఎస్.టి. ఓ నేలకొండపల్లి ఆఫీస్ సభార్డినేట్స్ విభాగంలో స్వామి డి. ఎస్.టి.వైరా 2018 నుండి బదిలీల లేకపోవడం వలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బదిలీల విషయంలో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు , రాష్ట్ర వ్యవసాయ శాఖతుమ్మల నాగేశ్వరావు,రాష్ట్ర రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు తెలంగాణ గెజిటెడ్ అధికారుల ఖమ్మం జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగ వేలాద్రి వారికి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఖజానా కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ వెంటపల్లి సత్యనారాయణ బదిలీలో వచ్చిన వారినీ జాయిన్ చేసుకోవడం అలాగే బదిలీలోవెళ్లిన వారినీ రిలీవ్ చేయడం జరిగింది. జాయిన్ అయిన వారికి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ వెళ్లిన వారికి వారు చేసిన సేవలను గుర్తించి దుశాలవతోని సన్మానించడం జరిగింది.